www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

ఆదివారం, 5 నవంబర్ 2023 పేజీలు : 10



## మహిళల సంక్షేమానికి

# పెద్దపీట వేస్తున్న సిఎం కేసీఆర్

- బీ.ఆర్.ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో సబ్బండ వర్గాలకు లబ్ది
- నా ఆడబిడ్డల ఆరోగ్య రక్షణ కోసం మెడికల్ కళాశాలను ప్రారంభింపజేశా
- ఆరు నెలలకు ఒకసారైనా మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి
- ఎన్నికల్లో ఆదరించండి కార్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
- రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్
- బీ.ఆర్.ఎస్ లో చేరిన 36 డివిజన్ కు చెందిన 200 మంది మహిళలు



2లో..

తెలంగాణ రాష్ట్రం లో సిఎం కేసీఆర్ మహిళల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని రామగుండం శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.శనివారం తిలక్ నగర్ డౌన్ విశ్వం కమ్యూనిటీ హాల్లో 36 డివిజన్ కు చెందిన గోలి స్వరూప,మెట్టు కవిత,లక్ష్మి,అయిలమ్మ,లింగమ్మ, రజిత,వరలక్ష్మి ,సౌజన్య,సరోజన,స్వరూప, అంజయ్య, తిరుపతి, రాజయ్య, వెంకటమ్మ, మరియమ్మ, శివయ్యతో పాటు 200 మంది మహిళలు బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు.వారిని ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవీయ కోణంలో ఆలోచన చేసే మనసున్న మారాజు సిఎం కేసీఆర్ అన్నారు. బీ.ఆర్.ఎస్ మ్యానిఫెస్టోలో మహిళ సంక్షేమ తగిన ప్రధాన్యత ఇచ్చారన్నారు.ఈ ప్రాంత ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలువాలని మీ రుణం తీర్చుకోవడానికి మెడికల్ కళాశాల ఎర్పాటు చేయించానని అన్నారు. జిల్లా కెంద్రాల్లో మెడికల్ కళాశాలలు ప్రభుత్వం మాంజూరు చేసిన సందర్భంలో సిఎం కేసీఆర్ ని ఓప్పించి మెప్పించి మెడికల్ కళాశాలను 500 కోట్లతో ప్రారంభించి కార్పోరేట్ వైద్యం పేద కుటుంభాలకు అందుబాటులోకి తెచ్చామన్నారు.నా ఆడబిడ్డలంతా ఆరోగ్యాల పట్ల శ్రద్ద వహించాలని నా కుటుంబంలో జరిగిన విధంగా మరే కుటుంభంలో జరుగవద్దన్నారు. 6నెలలకోసారి మహిళలు వైద్య పరిక్షలు చేయుంచు కోవాలనీ మెడికల్ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంఆరోగ్య మహిళ పేరిట పథకం తీసుకువచ్చిందన్నారు. రామగుండం లో జరిగిన అభివృద్ధి చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గమైన ప్రచారాలు చేస్తుందన్నారు. ఈ ఊరులో ఉండని వాళ్ల ఈ ఊరుకు ఎమి చేయని వారు ఇక్కడ ఉండని వాళ్ల ప్రజలను మ్షెసం చేసేందుకు మాయమాటాలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నరని ప్రజలు వాళ్లకు తగిన బుద్ది చెప్పాలన్నారు.

● గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/అక్షరం న్యూస్

## అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను

# కట్టుదిట్టంగా నమోదు చేయాలి



2లో..

- పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆశీష్ యాదవ్
- మహిళలను చెక్ చేసే సమయంలో మహిళా సిబ్బందిని వినియోగించాలి
- చెక్ పోస్ట్ ల వద్ద సిసి కెమేరాలు 24 గంటలు తప్పనిసరిగా పని చేయాలి
- ప్రతిరోజు అభ్యర్థుల ఎన్నికల ఖర్చు నమోదు నివేదికలను సకాలంలో అందించాలి
- ఎన్నికల ఖర్చుల నమోదు అంశంపై సంబంధిత అధికారులతో సమీక్షించిన పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు

## ఎమ్మెల్యే సేవలను

# మరువొద్దు..

దాసరి మనోహర్ రెడ్డిను భారీ మెజారిటీతో గెలిపించాలి: ఐలా రమేష్



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) అక్షరం న్యూస్:** నియోజకవర్గ ప్రజలు భారత రాష్ట్ర సమితికి ఓటు వేసి గెలిపించాలని స్థానిక నాయకులు, మాజి జెడ్.పీ.టి.సి. పద్మశాలి సంఘ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఐల రమేష్ పిలుపునిచ్చారు. గతంలో ప్రైవేటు డాక్టర్లను కేంద్ర విజిలెన్స్ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నప్పుడు స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రైవేట్ డాక్టర్లకు అండగా నిలిచారని, గుర్తు చేశారు. నియోజకవర్గంలోని ప్రైవేట్ డాక్టర్లందరికీ ఈ విషయం తెలుసని, అందుకు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కు రుణ పడి ఉన్నామని అన్నారు.ఎల్లవేళలా అందుబాటు లో ఉంటూ, ఏ చిన్న సమస్య ఎదురైన వెంఠనే పరిష్కరిస్తూ,సేవ కోసం తక్షణం వాలిపోయే

మిగతా2 లో..

# మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సిఎం కేసీఆర్





(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ భవిత కు భరోసా గా సబ్బండ వర్గాలకు లబ్ధి చేకూరేలా టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రూపోందిచారని ప్రజా ఆమోదయోగ్యమైన మేనిఫెస్టో లో ప్రకటించిన దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజహిత మ్యానిఫెస్టో రూపొందించారని రైతు బంధు ఎకరాకు ఏడాదికి రూ. 16,000, తెల్ల కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా పథకం,ఒక కుటుంబానికి 4000 రూపాయలు భీమా చెల్లించి ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పన,తెలంగాణ అన్నపూర్ణ పథకం ద్వారా ప్రతి రేషన్ కార్డు దారునికి సన్న బియ్యం పంపిణీ, ఆసరా పింఛన్లు రూ.5 వేలకు పెంపు,వికలాంగుల పింఛన్ 6 వేలకు పెంపు,సౌభాగ్య లక్ష్మీ పథకం అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ. 3 వేలు అర్హులైన లబ్ధిదారులకు రూ.400 రూపాయలకే సిలిండర్ ఆరోగ్యశ్రీ పరిమితి 15 లక్షలకు పెంపు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరు మళ్లీ తమకు మద్దతూగా నిలువాలనీ కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలన్నారు. 36 వ డివిజన్ బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కరక శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మూల విజయ రెడ్డి,కార్పోరేటర్ బాల రాజ్ కుమార్,చెలకల పల్లి శ్రీనివాస్,జె.వి.రాజు,ఎన్నారై వ్యాల్ల హరిష్ రెడ్డి, అనుముల కళావతి,శాంతలక్ష్మి,లవీనా,గుంపుల లక్ష్మి, నర్సింగ్,ఆకుల బాబన్న,జిట్టవెన వేణు,స్వాతి,రాజేష్, హాఫీ జ్,ఇందిరా,రజిత,సరోజన,సూజత,నవీనా తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడిపై విమర్శలు తగదు..

**- పొన్నం ను విమర్శించే స్థాయి బి ఆర్ ఎస్ నాయకులకు లేదు...**

**- యూత్ కాంగ్రెస్ నాయకులు గజ్జెల సురేష్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 4 (అక్షరం న్యూస్):** తెలంగాణ ఉద్యమ కారుడు హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ను విమర్శించే స్థాయి బి ఆర్ ఎస్ నాయకులకు లేదని యూత్ కాంగ్రెస్ నాయకుడు గజ్జల సురేష్ అన్నారు. శనివారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ భీమదేవరపల్లి మండల బి ఆర్ ఎస్ నాయకులు పొన్నం ప్రభాకర్ పై చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. పొన్నం ప్రభాకర్ ను వలస నాయకుడు అనడం సబబు కాదని, కెసిఆర్, కేటీఆర్, కవిత లు కూడా వేరే నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నారని,అంటే వాళ్లు కూడా వలస నాయకులే అవుతారనే విషయం బి.ఆర్.ఎస్ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లు కోసం పార్లమెంట్ లో పోరాడి, తెలంగాణ సాధించిన ఉద్యమకారుడు పై విమర్శలు చేయడం తగదన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎక్కడికి వెళ్లాడో చెప్పాలన్నారు. బీసీ నినాదంతో హుస్నాబాద్ నియోజకవర్గంలో గెలుపొందిన చరిత్ర గతంలోనే ఉందన్నారు. అప్పట్లో దేశిని చిన్న మల్లయ్య ఎమ్మెల్యేగా గెలిచిన విషయాన్ని గుర్తు చేశారు. భీమదేవరపల్లి మండలంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదని చెప్పుకొచ్చారు. మండలంలోని అభివృద్ధిపై బిఆర్ఎస్ నాయకులు చర్చకు రావాలని సవాల్ విసిరారు. పొన్నం ప్రభాకర్ పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి పవన్, మాట్ల రాహుల్, రోడ్డ అజయ్, తాళ్లపల్లి ప్రతాప్, వంశీ, కార్తీక్, నరేష్ తదితరులు ఉన్నారు.

# 248 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**-20 కేంద్రాలలో కొనుగోలు ప్రారంభం**

**-కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు**

**-జిల్లా వ్యవసాయ సహకార శాఖ అధికారిణి శ్రీ మాల**

పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 4 అక్షరం న్యూస్బీ పెద్దపల్లి జిల్లాలో ఖరీఫ్ పంట చేతికచ్చిన నేపథ్యంలో వ్యవసాయ సహకార శాఖ ఆధ్వర్యంలో 248 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు వ్యవసాయ సహకార శాఖ అధికారి శ్రీ మాల తెలిపారు. ఇప్పటివరకు 20 కేంద్రాల్లో దాన్యం కొనుగోలు ప్రారంభించినట్టు ఆమె పేర్కొన్నారు. ఇప్పటివరకు 240 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసినట్టు ఆమె తెలిపారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గల తన చాంబర్లో ధాన్యం కొనుగోలు పై శనివారం అక్షరం ప్రతినిధితో



మాట్లాడారు. మరి దాన్ని కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు కూడా పూర్తి చేసినట్టు ఆమె వివరించారు. ఏ గ్రేడ్ క్వింటల్ వరి ధాన్యానికి 2203 రూపాయలు, సాధారణ రకానికి 2183 రూపాయలు ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తుందని ఆమె పేర్కొన్నారు.రైతులు మధ్య దళాలను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర పొందాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని ఆమె తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు అవసరమైన ఏర్పాట్లు చేయడంతో పాటు రైతులకు మౌలిక వసతులు కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు.

రైతులు 17 శాతం మైచర్ వచ్చిన తర్వాతనే కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకొచ్చి విక్రయించాలని సూచించారు. తాలు శాతం కూడా ఎక్కువ లేకుండా చూసుకోవాలని ఆమె తెలిపారు. ధాన్యం విక్రయం విషయంలో రైతులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## ఎమ్మెల్యే సేవలను మరువొద్దు..

(మొదటి పేజీ తరువాయి)

శాసన సభ్యులు దాసరి మనోహర్ రెడ్డికు వెన్నంటి నిలవాలని, వారీ గెలుపు కోసం శ్రమించాలని యువతకు పిలుపునిచ్చారు. డాక్టర్ ఐల రమేష్ సుల్తానాబాద్ మండలం తో పాటు నియోజకవర్గంలోని గ్రామాల ప్రజల్లో మంచి ఆదరణ ఉంది. ఏంతో మందికి ఉచితంగా వైద్యం చేసిన వ్యక్తిగా ఐలా రమేష్ కు చాల మంది అభిమానులు ఉన్నారు.గతంలో సర్పంచిగా,ఎంపీటీసీ,గా జడ్పిటిసిగా సేవలు అందించిన డాక్టర్ రమేష్ ఎన్నికల ప్రచారం లో చురుగ్గా పాల్గొంటు, ప్రచారం మొదలు పెట్టడంతో తెరాస శ్రేణులు, యువతలో జోష్ పెరిగింది.

## అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను కట్టుదిట్టంగా నమోదు చేయాలి

**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -04 అక్షరం న్యూస్:** అధికారులు సమన్వయంతో అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను కట్టుదిట్టంగా నమోదు చేయాలని పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆశీష్ యాదవ్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆశీష్ యాదవ్ ఎన్నికల ఖర్చుల నమోదు అంశంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. లిపెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆశీష్ యాదవ్మాట్లాడుతూ,లి పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలో అధికారులు సమన్వయంతో మంచిపనితీరు కనబరుస్తున్నారని, ఇదే విధానంతో ముందుకు వెళ్లాలని ఆయన తెలిపారు.స్టాటిక్ సర్వేలన్స్ బృందాల వద్ద 24 గంటల పాటు వీడియోగ్రఫీ అందుబాటులో ఉండాలని, తదుపరి షిఫ్ట్ వారు విధులకు వచ్చిన తరువాత, వారికి బాధ్యతలు అప్పగించిన తర్వాత మాత్రమే ప్రస్తుతం విధులు నిర్వహించే సిబ్బంది రెస్ట్ తీసుకోవాలని అన్నారు. స్టాటిక్ సర్వేలెన్సు చెక్ పోస్ట్ వద్ద సీసీ కెమెరాలు 24 గంటల పాటు పని చేయాలని, ఏదైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే సమాచారం అందించాలని అన్నారు. మహిళలను చెక్ చేసే సమయంలో మహిళా సిబ్బంది అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు వహించాలని అన్నారు. ప్రతిరోజు ఎన్నికల కమిషన్ కు సమర్పించాల్సిన నివేదికలను, అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల నమోదు వివరాల ప్రతినీ సకాలంలో సమర్పించాలని అన్నారు. 10 లక్షల కంటే అధికంగా నగదు లేదా ఆభరణాలు జప్తు చేసినట్లయితే వెంటనే ఐటీ శాఖకు సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల ప్రచార సభలు నిర్వహించే సమయంలో ప్రతి అంశాన్ని వివరిస్తూ ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు వీడియో సర్వేలెన్స్ బృందాలు వీడియోలు రూపోందించి సమర్పించాలని అన్నారు. మన భారతదేశం ప్రపంచంలోనే అత్యంత పెద్ద ప్రజాస్వామ్య దేశం అని, పండుగలా పవిత్రంగా నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. అనంతరం పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకులు కలెక్టరేట్ లోని సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసి 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్, సోషల్ మీడియా మానిటరింగ్, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్, ఎంసిఎంసి కమిటీ పనితీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, పెద్దపల్లి ఏసిపి మహేష్, అసిస్టెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు రవిబాబు, ఐటి శాఖ అధికారి లాం కావ్ లన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ ఎస్ అధికారంలోకి రావడం ఖాయం : పట్లోళ్ల రూపారెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 04/ అక్షరం న్యూస్ :** రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని మణికొండ మహిళా విభాగం అధ్యక్షురాలు పట్లోళ్ల రూపారెడ్డి తెలిపారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని గోల్డెన్ టెంపుల్, సెక్రటేరియట్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్కే దక్కిందన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ప్రజలు వారి మాటలు నమ్మొద్దని అన్నారు. ప్రతిపక్షాల విష ప్రచారాలను అడ్డుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, విపక్షాల కుట్రలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ప్రచారంలో భాగంగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్ భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. ఈ

## బీఆర్ఎస్ వెంటే మేముంటాం



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 04 అక్షరం న్యూస్:** పెద్దపల్లి బీఆర్ఎస్ జడ్పిటిసి బండారి రాంమ్మూర్తి గత రెండు రోజుల క్రితం తన బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి బీఎస్పీ గూటికి చేరిన విషయం విదితమేఈనేపథ్యంలో తన గ్రామ ప్రజలు మాత్రం బీఆర్ఎస్ పార్టీ లోనే కొనసాగుతామని రాంమూర్తికి షాకిచ్చారు గ్రామ ప్రజల ఓట్ల బలంతో అధికార పార్టీ అండదండలతో అధికారాన్ని అనుభవించి గ్రామ ప్రజలకు సమాచారం ఇవ్వకుండా ఇతర పార్టీ కి వెల్లడం పట్ల ఆగ్రహానికి లోనైనట్లు చీకురాయి గ్రామ ప్రజలు తెలిపారు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్వగృహానికి చేరుకొని మీవెంటే మేముంటామని హామీ ఇచ్చారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏపార్టీ ఇవ్వడం లేదని బీఆర్ఎస్ పార్టీ ని చీకురాయి గ్రామ ప్రజలు వీడబోమంటూ తెగేసి చెప్పారు రానున్న రోజుల్లో బండారు రాంమ్మూర్తికి గ్రామ ప్రజలమే బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కోదురుపాక సర్పంచ్



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), నవంబరు 4, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మండలం, కోదురుపాక గ్రామానికి చెందిన్నబి.అర్.ఎస్. పార్టీ నాయకులు, గ్రామ సర్పంచ్ దేవరనేని సాగర్ రావు,తో పాటు బి.అర్.ఏస్ గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వీరందరికి మాజి ఎమ్మెల్యే, చింత కుంట విజయ రమణారావు పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా విజయరమణా రావు మాట్లాడుతూ బి.అర్.ఏస్ పార్టీ నియంతృత్వ పాలన కు ప్రజలు విసిగి పోయారని, కాంగ్రెస్ అధికారం లోకి రాగానే ప్రకటించిన 6 పథకాలను అమలు చేస్తామని అన్నారు. ఈ నెల 30 న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు.శనివారం పార్టీ లో చేరిన వారిలో మరుమల్ల చంద్రయ్య,దేవరనేని సురేందర్ రావు,దేవరనేని భాస్కర్ రావు, గుజ్జు అజయ్ రావు, దొంతుల రాజేంద్రప్రసాద్, కోదాటి శ్యాంసుందర్ రావు, కోదాటి తిరుపతి రావు, దేవరనేని సాగర్ రావు, దేవర్నేనేని సతీష్ రావు,దేవర్నేనేని శేఖర్ రావు, కొనటి ఆనంద రావు, నిమ్మల శ్రవణ్, పోల్సని సంపత్ రావు, దేవర్నేనేని సంపత్ రావు, చుంచుల లక్ష్మన్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నియామకం

- సంఘటిత అసంఘటిత కార్మిక సంఘం విభాగం ఆర్జీవన్ కన్వీనర్ గా జనగామ శ్రీనివాస్ గౌడ్



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 4/అక్షరం న్యూస్–:కాంగ్రెస్ పార్టీ రామగుండం1 సంఘటిత అసంఘటిత కార్మిక విభాగం కన్వీనర్ గా జనగామ శ్రీనివాస్ గౌడ్ ని నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఉత్తర్వులు జారీ చేసి నియమకపు పత్రాన్ని అందజేశారు.కాంగ్రెస్ లో చేరిన టీబీజీకేఎస్ నాయకుడు జనగామ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ దోపిడి పాలనను ప్రజలకు వివరించి,రామగుండంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించే విధంగా పని చేస్తానని అన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి రోజులు దగ్గర పడ్డాయి

- కాంగ్రెస్‌లో వరుస చేరికలు
- పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలిపించడం ఖాయం
- కాంగ్రెస్‌లో చేరిన హనుమంతునిపేట గ్రామానికి చెందిన బిజేపి బిఆర్ఎస్ పార్టీల నాయకులు



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 04 అక్షరం న్యూస్:** బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నియోజకవర్గంలో రోజులు దగ్గర పడ్డాయని పెద్దపల్లిలో వచ్చే అసెంబ్లీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామానికి చెందిన బీజేపీ బిఆర్ఎస్ పార్టీల నాయకులు మాధరపు ఆంజనేయరావు పిఏ సిఎస్ ఉపాధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గుజ్జుల కుమారస్వామి బిజెపి సీనియర్ నాయకులు ఏనుగంటి శ్రీనివాస్ రావు బండ లింగరావు గన్నమ్మనేని తిరుపతి రావు గుజ్జుల వీరస్వామి తక్కళ్ల ఆదిత్య తీగల నరేష్ హరీష్ గుర్రాల సతీష్ శేఖర్ రాజు కుమార్ గౌతమ్ ఉండింటి ప్రభాకర్ బిజెపి మండల ఉపాధ్యక్షులు ముప్పిడి లింగ స్వామి ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే విజయరమణా రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పలువురు రైతులు యువకులు నాయకులు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సంతోశంతో కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మనం అందరం గెలుపులో భాగస్వామ్యం అవ్వాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఇంటింటికి తెలపాలని సూచించారు మొన్న జరిగిన కర్ణాటక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా 100 రోజుల్లో అమలుపరిచాం కాంగ్రెస్ మాట ఇస్తే తప్పక నెరవేరుస్తుందన్నారు ఇప్పుడున్న కేంద్రం గ్యాస్ డీజిల్ నిత్యావసరాల ధరలు పెంచి సామాన్యులకు భారాన్ని మోపుతుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం నీళ్లు నిధులు నియమకాలు అని దళితులకు మూడెకరాలని ఉద్యోగాలని ఉచిత విద్య అని నమ్మించి మోసం చేసిందన్నారు రానున్న కాంగ్రెస్ హయాంలో ప్రజలందరికీ మెరుగైన సేవలను అందిస్తామని అన్నారు మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్నీ చేస్తామని మాది మాటల ప్రభుత్వం కాదు చేసి చూపిస్తామన్నారు వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికి ఈ నెల 30 న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే విధంగా కృషి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బీఆర్ఎస్‌కి ఓటు వేసినట్టే..

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 4 అక్షరం న్యూస్:** రేవంత్ రెడ్డి ఈరోజు సిగ్గు లేకుండా, కేసీఆర్ ను మస్కా కొట్టి, మన రెండు పార్టీలు కలిసి బీజేపీ ని ఓడించుదాం అని పత్రికా ముఖంగా చెప్పడం రాజకీయ నిస్సిగ్గుతనానికి పరాకాష్ట. 2009 కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబినెట్ పదవులు అనుభవించిన కేసీఆర్ కు, 2014 లో 7 గురు ఎమ్మెల్యేలను, 2018 లో 12 మంది ఎమ్మెల్యేలను అందించిన కాంగ్రెస్ పార్టీ, ఈరోజు ఇలా రాజకీయ నిస్సిగ్గు పనులకు పాల్పడి, బీజేపీను అధికారంలోకి రాకుండా తెరవెనుక ఒప్పందాలను కుదుర్చుకుని, తెలంగాణా రాష్ట్రాన్ని, తెలంగాణా ప్రజలను మరో అయిదేళ్లు అంధకారంలోకి నెట్టేందుకు భారాసా – కాంగ్రెస్ పార్టీలు పూనుకున్నాయి.

2018 లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో, అప్పటి తెరాస, ప్రస్తుత భారాస మేనిఫెస్టో ఒకటే. ఈరోజు అసెంబ్లీ ఎన్నికలలో ఈ రెండు పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలు కూడా దాదాపు ఒకే విధంగా ఉన్నాయి. మౌలిక సదుపాయాల అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి ఏమాత్రం విలువ ఇవ్వకుండా, కేవలం పోటీలు పడి ఉచితాలను ప్రకటించి, ఓటర్లను మభ్యపెట్టి, అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి భారాస – కాంగ్రెస్ పార్టీలు.

కర్ణాటకలో కాంగ్రెస్ ప్రకటించిన ఉచితాలు ఇంకా నెరవేర్చకపోగా, అధికారంలోకి వచ్చి 6 నెలలు తిరగకుండానే, రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన కాంగ్రెస్ పార్టీ, ఈరోజు 9 యేండ్ల దౌర్భాగ్య కేసీఆర్ కుటుంబ పాలనలో, ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలి, ఫాంహౌస్ కు పరిమితమైన కేసీఆర్, కేవలం ఎన్నికల కోసం బయటకు వచ్చి, కాంగ్రెస్ పార్టీతో కలిసి వింత నాటకాన్ని ఆడి, తెలంగాణా ప్రజానీకాన్ని మరలా మోసం చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.30 మంది ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు, కొండగట్టు బస్సు ప్రమాదంలో 60 మంది దుర్మరణం పాలైనప్పుడు, వరదల్లో ఎంతో మంది మృత్యువాత పడ్డప్పుడు, వరదల్లో కడెం ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయినప్పుడు, %ఋూాజ% పేపర్లు లీకు జరిగి, ఎంతోమంది నిరుద్యోగులు ఆత్మత్యలు చేసుకున్నప్పుడు, మేడిగడ్డ బ్యారేజ్ కుంగినప్పుడు ఫామ్ హౌస్ నుంచి బయటకు రాని కేసీఆర్, ఈరోజు ఎన్నికలు రాగానే బయటకు వచ్చి, కాంగ్రెస్ తో కుమ్మక్కు అయ్యి, ప్రజలను మరలా మోసం చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి, ఈ జిత్తులమారి నక్కలను గుర్తుంచుకుని, వీరిని తెలంగాణా పొలిమేరల అవతలకి తరిమి కొట్టాలని నేను మనవి చేస్తున్నాను.

# జిల్లాలో రెండవ రోజు 4 నామినేషన్‌లు దాఖలు

- 23-రామగుండం నియోజకవర్గంలో (2) నామినేషన్ లు దాఖలు
- 24-మంథని నియోజకవర్గంలో (1) నామినేషన్ దాఖలు
- 25- పెద్దపల్లి నియోజకవర్గంలో (1 ) నామినేషన్ దాఖలు



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -04 అక్షరం న్యూస్:** జిల్లాలోనీ మొత్తం మూడు నియోజక వర్గాలలో రెండవ రోజు శనివారం రోజున (4) నామినేషన్ లు దాఖలు అయ్యాయి. 23-రామగుండం నియోజకవర్గంలో రెండవ రోజు (2) నామినేషన్లు దాఖలు అయినట్లు, భారతీయ జనతా పార్టీ తరపున కందుల సంధ్యారాణి, స్వతంత్ర అభ్యర్థి ముడిమల్ల కీర్తి కాంత్ లు నామినేషన్ దాఖలు చేశారని, రామగుండం నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు రెండు రోజులలో నలుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు రామగుండం రిటర్నింగ్ అధికారి జే. అరుణ శ్రీ తెలిపారు. 24- మంథని నియోజకవర్గంలో రెండవ రోజు (1 ) నామినేషన్ దాఖలు అయినట్లు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నామినేషన్ దాఖలు చేసినట్లు మంథని రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్ తెలిపారు. 25- పెద్దపల్లి నియోజకవర్గంలో రెండవ రోజు (1) నామినేషన్ దాఖలు అయినట్లు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున చింతకుంట విజయ రమణారావు నామినేషన్ దాఖలు చేశారని, పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు రెండు రోజులలో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సి. హెచ్. మధుమోహన్ తెలిపారు.

# సిరిసిల్లలో బీజేపీకి “బిగ్ షాక్”

**- బిఆర్ఎస్ లో చేరిన 26వ వార్డు బిజెపి పార్టీ యువకులు**




రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ నవంబర్– 4 (అక్షరం న్యూస్): బీజేపీ దలిత మోర్చా అధ్యక్షుడు పేరుమాండ్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యదర్శి కొంపెల్లి రాజేందర్, నాయకులు సిరిగిరి అనిల్ ,సిరిగిరి విజయ్ దాదాపు 50 మంది యువకులు, దాదాపు 150 మంది మహిళలు బిఆర్ఎస్ నాయకులు టెస్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్ ,రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు ,జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ,పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,బీఆర్ఎస్ నాయకులు అన్నల్ దాస్ వేణు,దిడ్డి శ్రీనివాస్ సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సిరిసిల్ల అభివృద్ధి కేవలం కేటీఆర్ తోనే సాధ్యమని వారిని నమ్మి, పట్టణంలోని సంజీవయ్య నగర్ 26వ వార్డు బిజెపి శ్రేణులు, వార్డు ప్రజలు, మహిళలు, యువకులు చేరడం సంతోషకరంగా ఉందన్నారు. అన్ని వార్డుల్లో పార్టీ బలోపేతం చేసే బాధ్యత వార్డు అధ్యక్షులు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ లో చేరిన బీజేపీ దలిత మోర్చా అధ్యక్షుడు పేరుమాండ్ల ప్రవీణ్ మరియు బిజెపీ కార్యదర్శి కొంపెల్లి రాజేందర్, నాయకులు సిరిగిరి అనిల్ ,సిరిగిరి విజయ్ దాదాపు 26వ వార్డు 50 మంది యువకులు 150 మంది మహిళలు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో కాంగ్రెస్‌పై అసత్య ఆరోపణలు

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి**



**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-04(అక్షరం న్యూస్:** ఆర్ ఎస్ పార్టీ ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ముస్తా బాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్ రెడ్డి అన్నారు శనివారంముస్తాబాద్ మండల%శీ% లోని చిప్పలపల్లి గ్రామంలో వారి ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
కెసిఆర్, కేటీఆర్ పొద్దున లేస్తే కాంగ్రెస్ పార్టీ మీద పడి ఏడవడం తప్ప వేరే పని లేదని,, కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే పింఛన్ రాదు, రైతుబంధు రాదు ,కరెంటు ఉండదు, రుణమాఫీ కాదు అంటూ ప్రజలను మభ్యపెట్టి తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని మండి పడ్డారు. 24 గంటల కరెంటు ఎక్కడ ఇస్తున్నారో నిరూపించగలరా అని సవాల్ విసిరారు. రుణమాఫీ ఇంతవరకు చేపట్టలేదని ఎలక్షన్ కమిషన్ అవకాశమిస్తే ఇప్పుడు చేస్తాము అని చెప్తున్నారని ప్రభుత్వం ఏర్పడి ఐదు సంవత్సరాలు గడుస్తున్న రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఈ మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని కెసిఆర్ కు అర్థమైంది అన్నారు. అందుకే పొద్దున లేవగానే మేమేం చేస్తామో చెప్పకుండా కాంగ్రెస్ పై అసత్య అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని ప్రజలు దీన్ని నిశితంగా గమనిస్తున్నారు మా ఓటుతో సమాధానం చెబుతాం అని ఓపికతో ఉన్నారు అన్నారుఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు, చిప్పల పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బాపిరెడ్డి రాజయ్య చీకోడ్ గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ రమేష్, ఫ్యాక్స్ డైరెక్టర్ కరెడ్ల కొండల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రామగుండం నియోజకవర్గంలో మైనార్టీలలో ఎమ్మెల్యే చందర్‌కి అపూర్వ స్పందన...



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 4/అక్షరం న్యూస్:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఎల్బీనగర్ ప్రాంతంలో శనివారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ మెంబర్ తస్నిం బాను ఆధ్వర్యం లో జరిగిన ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లిం మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తస్నిమ్ భాను మాట్లాడుతూ వెనుకబడిన ముస్లిం ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని షాదీ ముబారక్ పేరిట లక్ష 16 వేల రూపాయల ఆర్థిక సాయం పేదింటి ఆడిబిడ్డలకు అందిస్తున్నారని మన రామగుండం నియోజకవర్గంలో దాదాపు 2500 మందికి షాది ముబారక్ ఇచ్చిన ఘనత చందర్ అన్నది అని అదేవిధంగా ఎంతోమంది పేద విద్యార్థులకు మైనార్టీ గురుకులం ఏర్పాటు చేసి కెసిఆర్ విద్యను అందిస్తున్నారని ఒక్కో విద్యార్థి మీద దాదాపు లక్ష ఇరవై వేల రూపాయలను తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అదేవిధంగా 12 రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలను మైనార్టీలకు కేటాయించారని అదేవిధంగా వాటిని మేనిఫెస్టో పెట్టి డిగ్రీ కళాశాలుగా చేస్తామని చెప్పారని తెలియజేశారు అదేవిధంగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రామగుండం నియోజకవర్గంలో ముస్లింల సమస్యలను పరిష్కరించారని 11 ఎకరాలు 25 గుంటలు కబ్రా స్థాన్ స్థలాన్ని ఓపెన్ కాస్ట్ లో పోకుండా సింగరేణి యాజమాన్యంతో కొట్లాడి 4 లక్షల పదివేల తోటి ఫెన్సింగ్ సరిహద్దు నిర్మాణం చేసి కబరస్థాన్ స్థలాన్ని కాపాడారని అదేవిధంగా ఎన్ టి పి సి లో కబ్రిస్తాన్ స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు.రామగుండం మసీదులో రెండు రోడ్లను వేయించి ఆ మస్జిద్ స్థలాన్ని సర్వే చేపిచ్చి పట్టా ఇప్పిస్తున్నారని,ఆ మస్జిద్ స్థలాన్ని సర్వే చేపించి పట్టా ఇప్పిస్తున్నారని అదేవిధంగా దాదపు 200మందికి ఎల్వోసీలు ఇచ్చి ప్రాణాలు కాపాడారని అదేవిధంగా ఎంతోమందికి సీఎంఆర్ఎఫ్ సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చారని అదేవిధంగా ముస్లింలలో మహిళల్లో ఉపాధి కల్పనలో భాగంగా 30 కుట్టు మిషన్లు విజయమ్మ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తూ ముస్లిం మహిళల్లో ఉపాధి కల్పించి ముస్లిం కుటుంబాల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నారని అదేవిధంగా రానున్న ఐదు సంవత్సరాలలో సంవత్సరానికి ఐదుగురు ముస్లింలకు తన సొంత ఖర్చులతో పవిత్ర మక్కయాత్ర చేపిస్తానని హామీ ఇచ్చారన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో నైమా,ఫర్జానా, బిల్ఖీస్,మైమూనా,ఆస్మా,అర్షియా,ఫిర్ దోస్,హబీబ, తదితరులు మహిళలు అత్యధికంగా పాల్గొన్నారు.

## సకల కులాలకు తగిన ప్రాధాన్యత ఇస్తుంది తెలంగాణ ప్రభుత్వం

**- రామగుండం శాసనసభ్యులు,బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 4/అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని సకల కులాలకు తగిన ప్రాధాన్యత ఇస్తుంది తెలంగాణ ప్రభుత్వమని కులాన్ని కుల వృత్తుల నమ్ముకొని జీవిస్తున్న వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ భరోసా నిలుస్తున్నారని రామగుండం శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.శనివారం గోదావరిఖని పట్టణం తిలక్ నగర్ టౌన్ లోని విశ్వం కమ్యూనిటీ హాల్ లో ఆరెకటిక కుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు రామగుండం బీ.ఆర్.ఎస్ ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మన్ రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ ప్రాంతంలోని ఆరెకటిక కులస్తులు మద్దతుగా నిలిచారని అన్నారు. రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నామని,ఈ ప్రాంతంలో మెడికల్ కళాశాల,ఐటి పార్క్,సీనియర్ సివిల్ జడ్జి కోర్టు.సబ్ రిజిస్టర్ కార్యాలయం తీసుకువచ్చి ఈ ప్రాంత భవిష్యత్తును పెంచామని చెప్పారు.అరే కుల బంధవుల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు కేటాయించామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సకల వర్గాలను సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఆరె కుల బాంధవులు అందరూ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమం లో అరేకుల సంఘ నాయకులు గౌలికార్ రాము, బోడెల్లి అశోక్,కిరణ్ జీ,నామాత్ బాయ్ భీమాజీ, శివాజీ,కార్పోరేటర్ బాల రాజ్ కుమార్ నాయకులు నారాయణదాసు మారుతి,సతీష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బి.అర్.ఏస్. ముఖ్య కార్యకర్తల సమావేశం.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), నవంబరు 4, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ పట్టణ బి.ఆర్.ఎస్. ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణం లోని గాంధీనగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా అర్హులైన ప్రతి మహిళకు 3000 రూపాయలు,ప్రతి రేషన్ కార్డుదారునికి15 లక్షల ఆరోగ్యశ్రీ, కార్డు దారుడు చనిపోతే ఐదు లక్షలు బీమా, 24 కిలోల సన్న బియ్యం. అందించనున్నట్లు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడ లేవని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్ గౌడ్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు పాల రామారావు, బుర్ర మౌనిక శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి ఐల రమేష్, బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి కౌన్సిలర్లు పసిడ్ల మమత సంపత్ కూకట్ల గోపి, రేవెల్లి తిరుపతి, అనుమాల అరుణ బాబురావు, గుర్రాల శ్రీనివాస్, నాయకులు పల్లా సురేష్, సుర శ్యామ్, తిప్పారపు దయాకర్, ఎల్ రావు, డాక్టర్ కలీం, సాజిద్ ,బైరగొని ప్రభాకర్, బండి సంపత్, సురేష్, వేయికళ్ల నరేందర్, బండ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె వెలుగు బస్సులో పటిక బెల్లం పట్టివేత

- పెద్దమ్మ స్టేజ్ చెక్ పోస్ట్ వద్ద పట్టుకున్న పోలీస్ లు
- ఎన్నికల వ్యయ పరిశీలకుల సమక్షంలో సీజ్



**సిరిసిల్ల 04, నవంబర్(అక్షరం న్యూస్):**కామారెడ్డి నుంచి కరీంనగర్ వెళుతున్న ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులో నిబంధ నలకు విరుద్ధంగా తరలిస్తున్న15 కేజీల పటిక బెల్లంను పోలీస్ లు శనివారం సాయంత్రం గంభిరావుపేట మండలం పెద్దమ్మ స్టేజ్ వద్ద పట్టుకున్నారు.పటిక బెల్లం ఎవరిదో బస్సులో ఉన్న ప్రయాణికులు చెప్పకపోవడంతో దానిని చెక్ పోస్ట్ వద్దకు తెచ్చారు. ఆ విషయాన్ని పోలీస్ లు అప్పటికే అక్కడ ఉన్నఎన్నికల వ్యయ పరిశీలకులు మణిగండసామి తెలియజేశారు. వ్యయ పరిశీలకుల సూచనలతో పట్టుకున్న బెల్లంను సీజ్ చేశారు.

## నిరుపేద పక్షపాతి నరేంద్రమోదీ

- ఉచిత బియ్యం పొడిగింపు పై హర్షము



**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-04(అక్షరం న్యూస్):** కేంద్రం అందిస్తున్న ఉచిత రేషన్ పథకాన్ని మరో ఐదేళ్లు పొడిగించనున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటన పై రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యాలయం కార్యదర్శి బాధ నరేష్ హర్షము వ్యక్తం చేశారు. దీని ద్వారా 80 కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతారని, అన్ని వర్గాలకు ఉచిత బియ్యం అందుతుందని పేర్కొన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ పేదలకు మరోసారి గుడ్ న్యూస్ చెప్పింది.అన్నారు ప్రతి నిరుపేదకు అందుబాటులో ఉండే విధంగా ప్రతి ఒక్కరికి అన్నం పెట్టే విధంగా భారతీయ జనతా పార్టీ అడుగులు వేస్తుంది అని , టిఆర్ఎస్ పార్టీ అవినీతి పాలనకు అంతం పలికే విధంగా భారతీయ జనతా పార్టీ అడుగులు వేస్తూ ప్రతి నిరుపేదకు ప్రతి నిరుద్యోగికి యువకులకు ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించి ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు ఇచ్చి పరిపాలన విధానాన్ని మార్చే విధంగా పనిచేస్తుంది అని అన్నారు. ప్రతి ఒక్కరు బిజెపికి ఓటు వేసి ఆశీర్వదించాలని కోరుకున్నారు.

## కారు గుర్తుకే ఓటు.. గన్నెవారి పల్లి ప్రజల మద్దతు



**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-04(అక్షరం న్యూస్):** ఎన్నికల ప్రచారంలో భాగంగా ముస్తాబాద్ మండలం గన్నేవాని పల్లె గ్రామస్తులు కల్వకుంట్ల తారకరామారావు కు, మద్దత్తుగా భారీ మెజార్టీతో ఓటు వేసి గెలిపిస్తామని మద్దతు ప్రకటించారు..,అనంతరం బీ ఆర్ ఎస్ పార్టీ మ్యానిఫెస్టో విడుదల చేశారు ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో గన్నేవాని బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు.ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ లు ఏ ఎంసి చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్ , మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య , మాజీ ఏ ఎంసి చైర్మన్ యాది మల్లేష్ సర్పంచ్ రేసు లక్ష్మీ మలేశం ,మాజీ ఏ ఎంసి చైర్మన్ బత్తుల ఆంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్ ,వార్డు సభ్యులు గన్నే సుమన్ లక్ష్మీ రాజాం , సింగిల్ విండో డైరెక్టర్ గన్నే నర్సింలు , గన్నే ఆనంద్ , యూత్ అధ్యక్షులు జంగం దేవేందర్ , రాజు , కరికే మహేష్ , గంధం రాజు , గన్నే మలేయ్య ,గన్నేవాని పల్లె బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చా..



- వావిలాల ని మండలం చేసి చూపిస్తా

**కరీంనగర్ బ్యూరో,హుజురాబాద్/నవంబర్04 (అక్షరం న్యూస్):** నేను రాజకీయాల్లోకి వచ్చిందే మీ మొహంలో చిరునవ్వు చూడడం కోసమని, ఒక్క అవకాశం ఇచ్చి నన్ను గెలిపిస్తే హుజురాబాద్ నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జమ్మికుంట లోని నగరం, నగురం, వావిలాల, పాపక్కపల్లి గ్రామాల్లో పర్యటించిన ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను ఘనంగా పెట్టి తెలంగాణ సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. సాధించిన తెలంగాణ ను ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి పదానికి నడిపించిన మహర్షి కేసీఆర్ అన్నారు. ఇక్కడ లేని విధంగా 24 గంటల కరెంటు తో పాటు 19 వేల కోట్లు రుణమాఫీ చేసి రైతుల మనసులలో చెరగని ముద్ర వేసుకున్నారు అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలకు ఓటు వేసి గెలిపిస్తే తెలంగాణ పాలన ఢిల్లీ కి వెళ్తుందని, మరోసారి తెలంగాణ ప్రజలు ఢిల్లీ చేతుల్లో బానిసలు అవుతారని అన్నారు. అభివృద్ధి చెందిన రాష్ట్రం అంధకారంలోకి పోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కొత్త మేనిఫెస్టో రూపొందించారని, మేనిఫెస్టోలో పేద ప్రజల అభ్యున్నతి కోసం మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఇందులో ముఖ్యంగా కెసిఆర్ ధీమా ఇంటింటికీ భీమా అని తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబంలో ఎవరైనా పోషకులు మరణిస్తే ఆ కుటుంబానికి ఈ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు ఇవ్వనున్నామని అన్నారు. సౌభాగ్య లక్ష్మి పథకంతో ప్రతి మహిళకు నెలకు 3000 రూపాయాలు అందజేయనున్నామని, దీంతోపాటు గ్యాస్ సిలిండర్ ని కూడా కేవలం 400 కే అందజేస్తా మన్నారు. అంతేకాకుండా అన్నపూర్ణ పేరిట తెల్ల రేషన్ కార్డు ఉన్న వారందరికీ సన్న బియ్యం ఇస్తామన్నారు. ఆరోగ్యశ్రీని కూడా ఐదు లక్షల నుంచి 15 లక్షలకు పెంచు తామన్నారు. పెన్షన్ కూడా దఫలవారీగా 5000 వరకు పెంచుతామని, వికలాంగుల పెన్షన్ కూడా 4000 నుంచి 6000కు పెంచనున్నామన్నారు. బీసీ బంధు, గృహలక్ష్మి పథకాలు పెట్టుకున్న అందరికీ కూడా ఎలక్షన్ అనంతరం చెక్కులు పంపిణీ చేస్తామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల కోసమే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పథకాన్ని తీసుకొచ్చిందని, అసలు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదన్నారు. తెలంగాణ ప్రజలు చాలా తెలివైన వారు అందుకే కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదన్నారు. నన్ను గెలిపించిన వెంటనే వావిలాల ను మండలం చేసి చూపిస్తా అన్నారు. మీ దండం పెట్టి అడుగుతున్న హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చేసుకోవాలంటే ఒక్క అవకాశం ఇవ్వాలంటూ కోరారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పింగళి రమేష్ ,నాగారం గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్,ఎంపీటీసీ తిరుపతిరావు, నగురం గ్రామ సర్పంచ్ రాజేశ్వర్ రావు, లింగారావ్, వావిలాల ఎంపీటీసీ మర్రి మల్లేశం ,గ్రామ శాఖ అధ్యక్షుడు సంపత్, ప్రసాద్, పాపక్కపల్లి గ్రామ అధ్యక్షుడు భుజంగరావు, గ్రామ సర్పంచ్ మహేందర్లతో పాటు నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

అమ్ముడుపోయిన నాయకులను ఊళ్ళ లోకి రానివ్వకండి, బిఆర్ఎస్ పార్టీ కండువా మీద గెలిచి వేరే పార్టీకి వెళ్లిన నాయకులను ఊళ్ళ లోకి రాని వద్దని అన్నారు. జమ్మికుంట జడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్ బిజెపికి కోట్ల రూపాయలకు అమ్ముడుపోయాడని అన్నారు. డబ్బులకు అమ్ముడుపోయిన నాయకుడు మీకు ఏ విధంగా సహాయపడతాడు మీరే ఆలోచించుకోవా లన్నారు. అలాంటి నాయకులు ప్రచారం కోసం మీ ఊర్లలోకి వస్తే చీపుర్లు తిరిగేయాలని అన్నారు. ఇప్పటి కైనా ఇలాంటి నాయకులపై అప్రమత్తంగా ఉండి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

# తనయుని గెలుపు కోసం తల్లి ప్రచారం

- గడప గడపకు వొడితల పద్మశ్రీ

**కరీంనగర్ జిల్లా బ్యూరో, హుజూరాబాద్ /నవంబర్ 04(అక్షరం న్యూస్):** ౧



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ గెలుపు కోసం ఆయన తల్లి పద్మశ్రీ శనివారం పట్టణంలోని 5, 19, 27, 28,29 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ, హుజురాబాద్ తో తమ కుటుంబానికి విడదీయలేని అనుబంధం ఉందని. ఈ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం పాటుపడు తున్నామని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రణవ్ ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజల వివరిస్తూ ఆమె ప్రచారాన్ని కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్ష మెజార్టీతో రామన్నను గెలిపిద్దాం

**- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నరసింహారెడ్డి**

రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-04(అక్షరం న్యూస్)సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత కేటీఆర్ ను లక్ష మెజార్టీ తో గెలిపిద్దాం అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ముస్తాబాద్ మండల కేంద్రంలో ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి ఆధ్వర్యంలోముస్తాబాద్ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి ముస్తా బాద్ పట్టణము లో బీ ఆర్ ఎస్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అందరూ పలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఉదయం అల్పాహారం తరువాత ప్రచారంలో పాల్గొన్నాడం జరుగుతుందిని, మధ్యాహ్నం భోజనం



తర్వాత సాయంత్రం 4 గంటల నుండి మళ్ళీ ప్రచారం సరళి జరుగుతుంది అన్నారు. పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ కేటీఆర్ కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేద్దామని సూచించారు. కల్వకుంట్ల తారకరామారావు కు మద్దతుగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రెండవ రోజు 4 నామినేషన్‌లు దాఖలు..

**- 23-రామగుండం నియోజకవర్గంలో (2) నామినేషన్ లు దాఖలు24-మంథని నియోజకవర్గంలో (1) నామినేషన్ దాఖలు**
**- 25- పెద్దపల్లి నియోజకవర్గంలో (1 ) నామినేషన్ దాఖలు**

**పెద్దపల్లి గోదావరిఖని ప్రతినిధి, నవంబర్ -04 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లాలోనీ మొత్తం మూడు నియోజక వర్గాల లో రెండవ రోజు శనివారం రోజున (4) నామినేషన్ లు దాఖలు అయ్యాయి.23-రామగుండం నియోజకవర్గంలో రెండవ రోజు (2) నామినేషన్లు దాఖలు అయినట్లు,భారతీయ జనతా పార్టీ తరపున కందుల సంధ్యారాణి,స్వతంత్ర అభ్యర్థి ముడిమల్ల కీర్తి కాంత్ లు నామినేషన్ దాఖలు చేశారని,రామగుండం నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు రెండు రోజులలో నలుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు రామగుండం రిటర్నింగ్ అధికారి జే. అరుణ శ్రీ తెలిపారు. 24- మంథని నియోజకవర్గంలో రెండవ రోజు (1 ) నామినేషన్ దాఖలు అయినట్లు,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నామినేషన్ దాఖలు చేసినట్లు మంథని రిటర్నింగ్ అధికారి హనుమా




నాయక్ తెలిపారు. 25- పెద్దపల్లి నియోజకవర్గంలో రెండవ రోజు (1) నామినేషన్ దాఖలు అయినట్లు,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున చింతకుంట విజయ రమణా రావు నామినేషన్ దాఖలు చేశారని,పెద్దపల్లి నియోజక వర్గం పరిధిలో ఇప్పటి వరకు రెండు రోజులలో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సి. హెచ్.మధుమోహన్ తెలిపారు.

# 6 తారీకు ఎల్లారెడ్డిపేట మండలంలో జరిగే యువ ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలి..






**- పోస్టర్లను ఆవిష్కరించిన రాష్ట్ర యువ నాయకులు జక్కుల నాగరాజు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండల/నవంబర్04(అక్షరం న్యూస్):** కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో యూత్ అధ్యక్షులు సామల్ల దేవరాజు ఆధ్వర్యంలో 6 తారీకు ఎల్లారెడ్డిపేట మండలంలో జరిగే యువ ఆత్మీయ సమ్మేళన సభ పోస్టర్లను ఆవిష్కరించిన రాష్ట్ర యువ నాయకులు జక్కుల నాగరాజు శ్రీకాంత్ రెడ్డి మేంగని మనోహర్ శనివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువ నాయకుడు జక్కుల నాగరాజు మాట్లాడుతూ 6 తారీఖున ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో జరిగే యువ సమ్మేళన సభను విజయవంతం చేయాలని యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మంత్రి కేటీఆర్ ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, యూత్ నాయకులు అన్నారం అజయ్ ,సోషల్ మీడియా కన్వీనర్ బెస్త రాజశేఖర్, దేవరాజు, దేవేందర్, కరుణాకర్, అరవింద్ ,తౌటు అజయ్ ,లింబద్రి, మణిదీప్, యువకులు తదితరులు పాల్గొన్నారు..

## సిరిసిల్లలో మొదటి నామినేషన్ దాఖలు

**- సిరిసిల్ల స్వతంత్ర అభ్యర్థిగా లగిశెట్టి**



**రాజన్న సిరిసిల్ల/ నవంబర్ -4 (అక్షరం న్యూస్):**సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థిగా లగిశెట్టి శ్రీనివాస్ శనివారం మొట్టమొదటి నామినేషన్ దాఖలు చేశారు. బిజెపిలో భంగపడ్డ లగిశెట్టి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసున్నట్లు తన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. సిరిసిల్లలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## మళ్లీ కారే రావాలి...కేసిఆరే గెలవాలి...

**- మరోసారి సేవ చేసే అవకాశాన్నివ్వండి...**
**- ఇంటింటి ప్రచారంలో భానోత్ ఎమ్మెల్యే శంకర్ నాయక్...**





**మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 4/అక్షరం న్యూస్:** మళ్లీ కారే రావాలి కేసీఆరే గెలవాలని మహబూబాబాద్ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ అన్నారు.శనివారం నాడు మండలంలోని నారాయణపురం,పీక్ల తండా,క్యాంపు తండా,కల్వల, గాంధీనగర్,తాళ్లపూసపల్లి,ధర్మారం,అన్నారం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలకు కష్టాలు తప్పవని అన్నారు.ప్రజలను ఓట్లు అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు.తెలంగాణ రాకముందు వ్యవసాయానికి కరెంటు,సాగు,తాగునీరు,పనులు లేక పస్తులుండలేక జీవనోపాధి కోసం వలస వెళ్లిన పరిస్థితిని ఆయన గుర్తు చేశారు.కానీ,తెలంగాణ సాధించాక ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో నేడు 24 గంటల కరెంటు,సాగు, తాగునీరు,ఉపాధి కల్పిస్తూ తొమ్మిదేళ్లుగా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి,సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు.ప్రతి ఎకరానికి రెండు పంటలకు సాగునీరు అందిస్తూ, రైతులను రాజును చేశారని తెలిపారు.దీంతో వలస వెళ్లిన ప్రజలు తిరిగి వచ్చి సంతోషంగా జీవనం సాగిస్తున్నారన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని,అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కృషి చేస్తున్న సీఎం కేసీఆర్,బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలన్నారు.ఎన్నికల ముందు ఊకదంపుడు ఉపన్యాసాలు,అమలుకు నోచుకోని హామీలు ఇస్తూ గ్రామాల్లో ప్రచారం కోసం వచ్చే పార్టీలను తమ పాలనలో తెలంగాణకు ఏమి ఒరగబెట్టారో నిలదీయాలని పేర్కొన్నారు.బిఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు గుండెలు గుబ్బేల్లమంటూ వెనకంజ వేసాయన్నారు.ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చామని తెలిపారు.మానుకోట గడ్డ శంకర్ నాయక్ అడ్డా అని బిఆర్ఎస్ పార్టీ గెలుపు తధ్యమని ధీమా వ్యక్తం చేశారు.ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఈ సందర్భంగా ఆయన భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమోహన్,జెడ్పిటిసి శ్రీనాథ్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్,నజీర్ అహ్మద్,కమటం శ్రీను, వూకంటి యాకుబ్ రెడ్డి,వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సట్ల వెంకన్న,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాదారపు సత్యనారాయణరావు,వీరు నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార జోరు పెంచిన బీఆర్ఎస్



**రాజన్నసిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-04(అక్షరం న్యూస్):** ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామంలో కల్వకుంట్ల తారరామారావు ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీ ఆర్ ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం ను అవునూర్ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ లు ఎంపీపీ జనగామ శరత్ రావు రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు లతో పాటు జడ్పీటీసీ గుండం నర్సయ్య,,ప్యాక్స్ వైస్ ఛైర్మన్ మెరుగు రాజేశం గౌడ్ పాల్గొన్నారు.సిరిసిల్లనియోజకవర్గం నుంచి పోటీలో ఉన్న కేటీఆర్ కు మద్దతుగా బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ప్రచారంలో జోరు పెంచడంతో పాటు అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని ముందుకు సాగుతున్నామని.జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును వివరిస్తూ ఇంటింటికీ ప్రచారం చేస్తున్నామన్నారు..రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజలను మభ్యపెట్టి అధికారం చేజిక్కించుకోవాలని చూస్తున్నాయని, గతంలో దేశాన్ని 55 ఏండ్లు పాలించిన కాంగ్రెస్, పదేండ్లుగా పాలిస్తున్న బీజేపీలు రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## కేటీఆర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి



**రాజన్న సిరిసిల్ల టౌన్/నవంబర్ - అక్షరం న్యూస్):** పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి ఆధ్వర్యంలో 2023 శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు మంత్రి కల్వకుంట్ల తారక రామారావుని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జిందం కళ మాట్లాడుతూ గడపగడపకు బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ సిరిసిల్లలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ ఎన్నికల ప్రచారాన్ని క్షేత్రస్థాయిలో విస్తృతంగా నిర్వహించారన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో వార్డు అధ్యక్షులు మెరుగు శేఖర్, గోషిక శ్రీనివాస్, బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు గ్రానైట్ ట్రైడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ ఆఫీస్ ప్రారంభోత్సవం..

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రఖమ్మం నగర శివారులోని గుర్రాలపాడు వద్ద తెలంగాణ గ్రానైట్ ట్రైడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని శనివారం కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎంపీ రవిచంద్రకు ఘన స్వాగతం పలుకుతూ టపాకాయలు కాల్చారు, పుష్పగుచ్ఛాలిచ్చి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర కుమారుడు నిఖిల్ చంద్ర,అసోసియేషన్ ప్రముఖులు వేముల రవి, పుచ్చకాయల నాగేశ్వరరావు, ఎ.నరేందర్, వెంపటి ఉపేందర్, ఎస్.కే.జానీ, అశోక్, శ్రీకాంత్, ప్రేమ్ కుమార్, కిషన్, నాగరాజు, సంతోష్, కృష్ణారావు, ఫరేఖ్, ఉపేందర్,రాము, అశోక్, చారి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# స్వతహాగా పద్మశాలి సంఘం కమిటీకి జిల్లా పద్మశాలి సేవా సంఘంకు సంబంధం లేదు

**- ప్రకటించిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 4/అక్షరం న్యూస్:** రామగుండం కార్పొరేషన్ లో కొంతమంది స్వతహాగా వేసుకున్న పద్మశాలి సేవ సంఘం కమిటీకి,జిల్లా పద్మశాలి సంఘంతో ఎలాంటి సంబంధం లేదని పెద్దపెల్లి జిల్లా పద్మజాల సేవా సంఘం అధ్యక్షులు వేముల రామ్మూర్తి ప్రధాన కార్యదర్శి ఆయిలు రమేష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. కొంత మంది సంఘ విచ్ఛిన్నానికి పాల్పడుతూ కుల బాంధువులను తప్పుతోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. స్వతహాగా వేసుకున్న కమిటీ చెల్ల నేరవు.అతిత్వరలో రామగుండం కార్పోరేషన్ ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించబడును.త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.స్వతహాగా పద్మశాలి సేవా సంఘం కమిటీ ఏర్పాటు చేసుకున్నారని మరో వర్గం పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా కార్యవర్గముగా చెప్పుకుంటున్న వారు జిల్లా నాయకత్వానికి ఫిర్యాదు చేశారు. గత నాలుగే మీద



పద్మశాలి సేవా సంఘం లో రెండు వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితిలో నెలకొన్నాయి ఇరువర్గాలు ఒకరిపై ఒకరు పోటాపోటీగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వర్ధంతి వేడుకలు మార్కండేయ జయంతోత్సవాలు తదితర కార్యక్రమాలు చేస్తూ పోటాపోటీగా ఎన్నికల్లో వారు నచ్చిన అభ్యర్థులకు ప్రచారానికి తిరుగుతూ పద్మశాలి కుల బాంధవుల పరువులు తీస్తున్నారు.వీరిద్దరి మధ్య గొడవలతో పద్మశాలి సేవా సంఘం అంటేనే కుల బాంధవులు చిరాకుపడే పరిస్థితి నెలకొన్నాయి.జిల్లా, రాష్ట్ర నాయకత్వం ఇక్కడ ఉన్న పద్మశాలి కుల సంఘాల మధ్య నెలకొన్న వైశ్యమ్యాలను వ్యతిరేక భావాలను తొలగించేందుకు వారి ఈరువర్గాలను సమన్వయం చేసి పరిష్కారం దిశ చూపాల్సిన బాధ్యత నాయకత్వం పై ఉందని పరిష్కారం అయినాంగనే ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుందనేది పద్మశాలి కుల బాంధవులు కోరుతున్నారు.

# చట్టాలపై మహిళలకు అవగాహన..

**ఖమ్మం తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్):** ఖమ్మం మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సంక్షేమ అధికారి సుమ ఆధ్వర్యంలో జిల్లా సాధికారత కేంద్రం సభ్యులు లింగ వివక్షత ను అంతం చేయడానికి మహిళలు, మరియు ఆడ పిల్లలు రక్షణ , భద్రతా , సాధికారత గురించి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, సింగారెడ్డిపాలెం, నేలకొండపల్లి లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి హెచ్ఈడబ్ల్యూ సిబ్బంది మాట్లాడుతూ మహిళల రక్షన, భద్రథ మరియు సాధికారత కు సంబందించిన చట్టాలు , పథకాలు , సెవలు మరియు అత్యవసర హెల్ప్ లైన్ న%శీ%బర్లు, బెటీ బచావో బెటి పడావో అనే నినాదానికి మనందరం మన వంతు బాధ్యత గా ఆడ పిల్లలను కాపాడాలి మరియు చదివించాలి అలాగే స్థిరమైన రేపటి కోసం మనమంతా లింగ సమానత్వం పాటించాలని, కానీ ఆలోచనలు మరియు సమాజం అభివృద్ధి చెందడంతో, సమానత్వం కోసం మనందరం కలిసి పని చేయాలని. లింగంతో సంబంధం లేకుండా మానవులందరిలో, సఖి 5రకాల సేవలు గురించి వివరించారు మరియు మహిళ హెల్ప్ లైన్ నెంబర్ 181 గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో






డిఎచ్ఈ డబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ లు ఎస్.డి సఫ్రీన్, పగిడిపల్లి ప్రమీల, కే.సతీష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.ప్రమీల అధ్యాపకులు, స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మానేసి వింతగా ప్రవర్తిస్తూ ఆత్మహత్యకు పాల్పడ్డ సింగరేణి కార్మికుడు

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 4/అక్షరం న్యూస్:**తండ్రి వారసత్వ ఉద్యోగంతో సింగరేణి కార్మికుడిగా కొనసాగుతున్న గోదావరిఖని కాకతీయ నగర్ కు చెందిన కాటేపల్లి రాజ్ కుమార్ 38 మద్యానికి బానిసై ఆ తర్వాత మద్యం మానేసి వింతగా ప్రవర్తిస్తూ ఉండడంతో మానసిక వైద్యులకు చూపించు మార్పు రాక ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ బి సమ్మయ్య తెలిపారు. గోదావరిఖని కాకతీయ నగర్కు చెందిన కాటేపల్లి రాజ్ కుమార్ తండ్రి అయిలయ్య 38 సంవత్సరములు అనునతడు జీడికే1 ఇంక్లైన్ నందు తన తండ్రి వారసత్వంగా వచ్చిన సింగరేణి ఉద్యోగం చేస్తున్నాడు. రాజకుమార్కు భార్య మహేశ్వరి తో వివాహం జరిగింది.అతనికి ఒక కూతురు ఆరు సంవత్సరాలు, కొడుకు రెండు సంవత్సరములు సంతానం కలరు.గత ఆరు నెలల కిందటి వరకు రాజ్ కుమార్ విపరీతమైన



మద్యం సేవించేవాడు.గత ఆరు నెలల కిందట నుండి మద్యం మానేసినాడు మద్యం మానేసినప్పటి నుండి రాజకుమార్ వింత వింతగా ప్రవర్తించుచుండగా కరీంనగర్ లో గల మానసిక వైద్య నిపుణునికి చూయించినారు.కానీ రాజకుమార్ మందులు వాడకపోయేసరికి ఇంకా మతిస్థిమితం సరిగా లేక ప్రవర్తించుచు నిన్నటి రోజున డ్యూటీకి వెళ్లి వచ్చి రాత్రి 11 గంటల ప్రాంతంలో నిద్రకు ఉపక్రమించినాడు కాగా శనివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో రాజకుమార్ భార్య అయిన మహేశ్వరి నిద్ర లేచి చూసేసరికి రాజకుమార్ ఇంటి పక్క గల రేకుల షెడ్ ఐరన్ పైపుకు నైలాన్ తాడుతో ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడు మృతుడు రాజకుమార్ మానసిక స్థితి సరిగా లేక తనకు తాను ఉరివేసుకున్నాడు అని మృతుడు రాజకుమార్ తల్లి ప్రమీల 60 సంవత్సరములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు గోదావరిఖని వన్ టౌన్ ఎస్సై సమ్మయ్య తెలిపారు.

# పద్మశాలి సంఘానికి వేముల, అయిలలకు సంబంధం లేదు



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 4/అక్షరం న్యూస్:**రామగుండం కార్పొరేషన్ ఏరియా పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఈనెల 7వ తేదీ మంగళవారం రోజున గోదావరిఖని కళ్యాణ్ నగర్ సుమంగళ్ పంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు పద్మశాలి సేవా సంఘం కన్వీనర్ సిరిమల్ల జయ రాములు,సంఘం ప్రథమ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి సిరిపురం మాణిక్యం లు తెలిపారు. మార్కండేయ కాలనీలో శనివారం సంఘ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు మంచికట్ల బిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా అడేపు శంకర్ లు 2018 సంవత్సరంలో వారు పదవులను తీసుకోవడం జరిగింది.అయితే వీరిద్దరూ సంఘానికి రెండేళ్ళు సంఘానికి సేవలు అందించారు.రెండేళ్ల తర్వాత పదవి కాలం 2020 సం"ముతో ముగిసిన తర్వాత మంచిగట్ల బిక్షపతి రాజీనామా చేశారు.జిల్లా కమిటి నేతృత్వంలో 26/9/2021 ఆదివారం రోజున మాజి అధ్యక్ష కార్యదర్శులైన మంచికట్లా బిక్షపతి,అడెపు శంకర్ లు ఇరువర్గాలు సమక్షంలో జిల్లా సంఘం నేతల అధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ పద్మశాలి సేవా సంఘం కార్యవర్గం పూర్తిగా రద్దయినట్లు తీర్మానం అయినట్లు తెలిపారు.

ఈ మూడు సంవత్సరాలుగా ఒంటెద్దు పోకడలతో మాజీ ప్రధాన కార్యదర్శి ఆడెపు శంకర్ తానే సంఘం ప్రధాన కార్యదర్శిగా వివిధ ప్రకటనలు చేస్తూ సంఘం నాయకత్వాన్ని,కుల బాంధవులను ఇబ్బంది చేస్తున్న తీరులో,నూతనంగా కన్వీనర్ సిరిమల్లెజయరాములు నేతృత్వంలో ఏలాంటి రాజకీయాలకు అనుబంధం లేకుండా కుల సంఘానికి పనిచేసే వారందరినీ నూతనంగా రామగుండం కార్పొరేషన్ పద్మశాలి సేవా సంఘం కమిటీగా నియామకం చేసి ఈనెల 7వ తేదీన ప్రమాణ స్వీకర మహోత్సవం చేయిస్తున్నట్లు వారు తెలిపారు.ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన సంఘాన్ని ఇబ్బంది చేస్తు పత్రికా ప్రకటనలు చేస్తున్న జిల్లా నేతలైన వేముల రామ్మూర్తి,అయులు రమేష్ లకు ఎలాంటి సంబంధం లేదని వారు స్పష్టం చేశారు.

# సిపిఎం అభ్యర్థుల గెలుపే జిల్లా అభివృద్ధికి మలుపు...



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా మాత్రమే ఖమ్మం జిల్లా సమగ్రాభివృద్ధి జరుగుతుంది అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ,బీవికే కమిటీ ఆధ్వర్యంలో నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు శనివారం మంచికంటి పంక్షన్ హల్ లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి కావాలని సుదీర్ఘ పాదయాత్ర చేసింది సిపిఎం పార్టీ మాత్రమే అని, నిధులు కేటాయించి ప్రాజెక్టులు పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేయాలని తీవ్ర ఆందోళనలు చేసింది సిపిఎం పార్టీ అని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గంలో 30 సంవత్సరాలకు పైగా ఎటువంటి అవినీతి లేకుండా, అక్రమాలు, అరాచకాలు లేకుండా నిజాయితీ పరిపాలన చేసి ప్రజా సమస్యలు పరిష్కారం చేసిన ఘనత సిపిఎం పార్టీకు వుంది అని తెలిపారు. ఖమ్మం నగరంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆమరణదీక్ష ఆనాడు చేసి పేదలకు వేల ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో పార్టీ చురుకైన పాత్ర నిర్వహించింది అని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్లు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. ఈనెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకి ఓటు వేసి తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, నాయకులు వై శ్రీనివాసరావు, పి ఝాన్సీ, బోడపట్ల సుదర్శన్, పి సుబ్బారావు ,శివనారయణ, ఆఫ్జల్ , శవాసిరెడ్డి వీరభద్రం, పి వాసు, తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో దూసుకుపోతున్న కారు..

**- గ్యారెంటీలేని పార్టీకి ఓటు వేయద్దు..**



**ఖమ్మం/ వైరా నవంబర్ 4 (అక్షరంన్యూస్):**వైరా మున్సిపాలిటీ పరిధిలో ఒకటో వార్డు రెండో వార్డు మూడో వార్డు నాలుగో వార్డు అయిదు వార్డ్ పనెండవ వార్డ్ పదవ వార్డ్ మ0డలలొ దిద్దెపుడి పాలడగు రెబ్బవరం గొల్లపూడి గ్రామాలలో కారు పార్టీ ప్రచారం దూసుకుపోతోంది. ఇంటింటి ప్రచారంలో ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ముందుకు పొతునారు. గ్యారంటీ లేని పథకాలు నమ్మవద్దని చేసి చూపిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం పథకాలు అమలు లో నెం లో వుందని నాయకులు ప్రచారం నిర్వహించారు. మనసున్న మనిషి ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి నిత్యం ప్రజలతో వుండె భానోత్ మదన్ లాల్ ను గెలిపించాలని వార్డ్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి వార్డులో గ్రామాల్లో ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని నాయకులు తెలిపారు. 30 తారీఖున జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణొతు మదన్ లాల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, మునిసిపాలిటీ వైస్ చైర్మెన్ ముళ్ళ పాటి సీతారాములు, పార్టీ సమన్వయకర్తలు కట్టా కృష్ణార్జునరావ్, కొత్త వెంకటేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, మాదినేని సునీత ప్రసాద్, పెరుమాళ్ కృష్ణమూర్తి, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ, పెరుగు ప్రసాద్ ,సక్కుబాయి, తన్నీరు జ్యోతి, ఏలూరి నరసింహారావు, మిట్టపల్లి సత్యంబాబు, మెదర మెట్ల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు బుక్స్, పెన్నులు, ఇతర సామాగ్రి వితరణ..

**- వైరా లైన్స్ క్లబ్ ప్రతినిధులు..**



**ఖమ్మం/ వైరా నవంబర్ 4 (అక్షరంన్యూస్):** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయుల సలహాలతో చదువుకొని అన్ని రంగాల్లో ఉన్నత స్థితికి చేరాలని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. జింకల గూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. పుల్లారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొల్లా రాంబాబు కుమార్తె సాయి శరణ్య పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు మధ్య కేక్ కట్ చేసుకుని విద్యార్థులు రాసుకునేందుకు నోట్ బుక్స్, పెన్నులు, ఇతర రాత సామగ్రి స్వీట్స్ విద్యార్థులకు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, కొల్లా రాంబాబు, సాయి శరణ్య ప్రధానోపాధ్యాయులు బి. పుల్లారావు వై.రవికుమార్ అంగన్వాడి ఉపాధ్యాయులు అరుణ, విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ అధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల ప్రచారం..



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ స్టీరింగ్ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కె.వి . కృష్ణారావు నాయకత్వంలో తెలంగాణలో సామాజిక న్యాయం కోసం ఖమ్మం అభివృద్ధి ప్రదాత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం రాపర్తి నగర్ బి.సి కాలనీ, వివేకానంద కాలనీలలో గడపగడపకు ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల కరపత్రాన్ని పంచుతో వాటి గురించి డివిజన్లోని అందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ బచ్చాల పద్మాచారి, ఉద్యమకారులు: షేక్ మస్తాన్,బట్టు రాజేందర్, దాసరి శ్రీనివాస్, సాయి, ప్రణయ్, కామ ప్రభకర్, నరసింహారావు తదితులున్నారు.

## నేడు వైరా మున్సిపాలిటీలో బాణోత్ మదన్ లాల్ ఎన్నికల ప్రచారం



**ఖమ్మం/వైరా నవంబర్ 4 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం 20,1,2, 3 ,4 వార్డులలో వైరా నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ నేడు పర్యటిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భానోత్ మదన్ లాల్ ఉదయం 8 గంటలకు వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ 20వ వార్డు కు చేరుకుంటారు. అక్కడ నుండి ప్రచారం ప్రారంభంతో 1,2,3,4 వార్డులలో కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు ప్రజాప్రతినిధులు నాయకులు,కార్యకర్తలు పాల్గొనాలని ఆ పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## పాలేరు కాంగ్రెస్ అభ్యర్థిగాశీనన్న నామినేషన్..

- పొంగులేటి తరఫున పత్రాలు దాఖలు చేసిన సోదరుడు ప్రసాద్ రెడ్డి




**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)ఖమ్మం రూరల్:** పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తరఫున ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్వరికి ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ ప్రతులు అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, జిల్లా నాయకులు బైరు హరినాథబాబు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడిత్యా పెట్రామ్ నాయక్ ఉన్నారు. 9వ తేదీన శీనన్న దాఖలు..రాబోయేది భారీ విజయం..పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తరఫున నామినేషన్ దాఖలు చేశాక.. విలేకరులతో పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడారు. పాలేరు ప్రజలు శీనన్నను భారీ మెజారిటీతో గెలిపించుకోబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 9వ తేదీన పొంగులేటి శీనన్న పాలేరు ఎన్నికల కార్యాలయానికి వచ్చి స్వయంగా తన నామినేషన్ దాఖలు చేస్తారని ప్రకటించారు.

## హుజురాబాద్ అభివృద్ధి చేయాలంటే మీ ఆశీర్వాదం కావాలి

-తెలంగాణ అభివృద్దే మంత్రంగా బిఆర్ఎస్ పనిచేస్తుంది
-ఎమ్మెల్యే గెలిచాక ఈటెల తట్టెడు మట్టైనా పోశాడా
-అభివృద్ధి చేయకుంటే మళ్లీ ఓటు అడగను
-తెలంగాణలో ఇప్పటికె లక్ష యాభై వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం



**కరీంనగర్ జిల్లా బ్యూరో, హుజురాబాద్/నవంబర్ 04(అక్షరం న్యూస్):**నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ, హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి కోరారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హుజరాబాద్ మండలంలోని శాలపల్లె, ఇందిరానగర్, చెల్పూర్, రాజపల్లి గ్రామాల్లో జరిగిన ప్రచారంలో భాగంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి నేటి వరకు తెలంగాణ అభివృద్ధి మంత్రంగా బిఆర్ఎస్ పార్టీ పని చేస్తుందన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా రైతులకు 24 గంటల ఉచిత కరెంటు తో పాటు రైతుబంధు, రైతు బీమా పథకాలు అమలు చేస్తూ రైతుల గుండెల్లో గుడి కట్టుకున్న మహానీయుడు కేసీఆర్ అన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా నిలబెట్టాడన్నారు. తెలంగాణలో ఉన్న పేద ప్రజల బాగోగుల కోసం ఆలోచించి కొత్త మేనిఫెస్టో తయారు చేశారని మేనిఫెస్టో లో సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 3000 రూపాయలు అందించడం తో పాటు ఆరోగ్యశ్రీని 15 లక్షల పెంచుతామని అన్నారు. దీంతోపాటు ప్రతి కుటుంబానికి కెసిఆర్ ధీమా ప్రతి ఇంటికి భీమా అనే పథకం తో 5 లక్షల ఉచిత బీమా అందించడంతోపాటు గ్యాస్ సిలిండర్ ని కూడా 400 కి ఇవ్వనున్నామన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి అన్నపూర్ణ పథకం ద్వారా సన్న బియ్యం కూడా అందించనున్నామన్నారు. ఉప ఎన్నికల సమయంలో సెంటిమెంటు డైలాగులతో నియోజకవర్గంలో ఓట్లు వేయ

# సంక్షేమ పథకాలు అమలు కేసీఆర్‌తోనే సాధ్యం..

**ఖమ్మం/ వైరా నవంబర్ 4 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని వైరా రింగ్ రోడ్ నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు శనివారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ విజయానికాంక్షిస్తూ ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పేరుపేరునా ప్రతి ఒక్కరిని గుర్తించుకునే బానోత్ మదన్ లాల్ ను గెలిపించాలని కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో భానోత్ మదన్ లాల్ ను గెలిపించుకుంటే నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన కేసీఆర్ పాలన చూడండి, గతంలో పాలకుల పాలన చూడండి అని వివరించారు. అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని మరోసారి అభివృద్ధికి పట్టం కట్టి వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ ను గెలిపించాలన్నారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణర్జునరావు, వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహనరావు, వర్తక సంగం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు, బీఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి ,బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, భూమాత కృష్ణమూర్తి ,కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బాణోత్ సక్కుబాయి, మాజీ వైస్ ఎంపీపీ తన్నీరు జ్యోతి ,మేదరమెట్ల శ్రీనివాసరావు, మాదినేని దుర్గాప్రసాద్, ఏదునూరి శ్రీనివాసరావు, రెబ్బవరం సర్పంచ్ సాదం రామారావు, తాటిపూడి సర్పంచ్ భట్ట భద్రయ్య,కో ఆప్షన్స్ సభ్యుడు బీబా,అదురి ప్రేమ్ కుమార్, నూకల వాసు, కరీముల్లా ,మోరంపూడి బాబు, దోంతేబోయన గోపి, మోటపోతుల సురేష్ ,దాసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల ఆశీర్వాద సభ ర్యాలీని విజయవంతం చేయాలి

**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష**
**- నూతనంగా బీఎస్పీ పార్టీలో చేరిన ప్రముఖ నేతలను సన్మానించిన బీఎస్పీ నాయకులు**

**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 4 అక్షరం న్యూస్:** బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో నేడు పెద్దపల్లి పట్టణం ఎన్ ఎస్ గార్డెన్ లో నిర్వహించిన పత్రిక మిత్రుల సమావేశం నిర్వహించడం జరిగింది, అదేవిధంగా వివిధ పార్టీల నుండి బహుజన సమాజ్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి మండల మాజీ జడ్పిటిసి ఈర్ల కొమురయ్య , ప్రస్తుత పెద్దపల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి, పెద్దపల్లి కౌన్సిలర్ పోతాని పురుషోత్తం, 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి సురేందర్ సన్నీ భాగ్యలక్ష్మి, పెద్దపల్లి 16వ వార్డు కౌన్సిలర్ రాజం మహంతా కృష్ణ యాదవ్, మరిపల్లి సతీష్ గార్లను దాసరి ఉష శాలువాతో సన్మానించారుఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి ఈర్ల కొమురయ్య మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా బీసీలకు బహుజనులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరిస్తూ, కొంతమంది భూస్వాములు, పెత్తందారులు పార్టీలలో ఉడుముల ప్రవేశించి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను బానిసల్లాగా, హేళన పరుస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఎస్పీలో చేరనన్నారు, బహుజన బిడ్డ అయిన దాసరి ఉష గారికి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. అనంతరం పెద్దపల్లి మండల జడ్పిటిసి బండారి రామ్మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పడ్డ నుంచి ఎన్నో



కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో మన్నలను పొందుతున్న సందర్భంలో అవమానాలు భరించలేకనే ఎంతో బాధతో బీఆర్ఎస్ పార్టీని విడి, బహుజనుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న దాసరి ఉష గారి గెలుపులో భాగస్వామ్యులుగా అవుదామని నేడు బీఎస్పీలో చేరినట్లు ఈ సందర్భంగా వారు తెలియజేశారు విద్యావంతురాలు ఉన్నత చదువులు చదివినప్పటికీ ప్రజా శ్రేయస్సు కోసం బహుజన వాదాన్ని తన భుజానన ఎత్తుకొని బీసీ ఎస్సీ ఎస్టీ మత మైనారిటీల గొంతుకగా పెద్దపల్లి నుండి పోటీ చేస్తున్న దాసరి ఉష గారిని గెలిపించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. అదేవిధంగా దాసరి ఉష గారు మాట్లాడుతూ రేపు జరగబోయే పెద్దపెల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో ఎమ్మెల్యే నామినేషన్ కై బహుజనుల ఆశీర్వాద సభ ర్యాలి నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు ముఖ్యఅతిథిగా రానున్నట్లు తెలియజేస్తూ భారీ సంఖ్యలో పెద్దపల్లి ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంపల్లి బాబు, అసెంబ్లీ అధ్యక్షులు బొంకురి దుర్గయ్య, అసెంబ్లీ ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, అసెంబ్లీ కోశాధికారి ఎండి రియాజ్, పట్టణ అధ్యక్షులు రమీళ్ల శారద, వివిధ మండలాల అధ్యక్షులు మహిళా కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా నుండి రక్షించాలి

**- అందులో నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలకు డబుల్ బెడ్ రూమ్ కట్టించి ఇవ్వాలి**
**- కొత్తపల్లి అమర్నాథ్ తెలంగాణ అంబేద్కర్ సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు**

**కరీంనగర్ జిల్లా బ్యూరో,04 నవంబర్ (అక్షరం న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలం లోని తీగలగుట్ట పల్లి గ్రామ రెవెన్యూ శివారులో సర్వేనెంబర్ 120 లో దాదాపు పది గుంటల భూమి, చంద్రపురి కాలనీలో ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ దగ్గర ప్రభుత్వ భూమిని కొంతమంది



ప్రైవేటు వ్యక్తులు కబ్జాలు చేసి అందులో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు, అట్టి భూమిలో అక్రమ నిర్మాణాలను కరీంనగర్ రూరల్ తాసిల్దారు, కరీంనగర్ ఆర్డీవో, మరియు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని అట్టి అక్రమ నిర్మాణాలను ఆపివేసి సదరు ప్రైవేటు వ్యక్తులను పిలిపించి వారి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి అమర్ నాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అట్టి భూమిని రికవరీ చేసి నిరుపేద లైనటువంటి ఎస్సీ ఎస్టీలు మరియు బిసి మైనార్టీలకు ఇంటి స్థలాలు మరియు డబుల్ బెడ్ రూములు ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను అన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలి

రామగుండం రిటర్నింగ్ అధికారి జే అరుణ శ్రీ. అత్యధిక పోలింగ్ శాతం నమోదయ్యేలా స్వీప్ కార్యక్రమం నిర్వహణ.

అత్యధిక పోలింగ్ శాతం నమోదయ్యేలా స్వీప్ కార్యక్రమాల నిర్వహణనామినేషన్ వేసిన అభ్యర్థుల అఫిడవిట్ వివరాలు ఆన్ లైన్ లో నమోదు.



గోదావరిఖని ప్రతినిధి/రామగుండం/నవంబర్ -4 అక్షరం న్యూస్:శాసనసభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ సహకారం అందించాలని రామగుండం రిటర్నింగ్ అధికారి జె. అరుణశ్రీ కోరారు.శనివారం రామగుండం రిటర్నింగ్ అధికారిజె.అరుణశ్రీ ఎన్టిపిసి లోని మిలినియం హాల్ లో మీడియా సమావేశం నిర్వహించి రాష్ట్ర శాసనసభ ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ మాట్లాడుతూ,అత్యధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ ఓటరు చైతన్య రథం ద్వారా,సాంస్కృతికసారథి కళాకారులచేరామగుండం నియోజకవర్గమైన ప్రతి ప్రాంతంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించేలా స్వీప్ ప్రోగ్రామ్ ద్వారా విజయవంతం గా అన్ని ప్రాంతాల్లో చైతన్య యాత్ర నిర్వహించినట్లు తెలిపారు.కళాకారుల ఆటపాటలతో ప్రజల్లో అవగాహన పెంపొందిన సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి అని తెలిపారు.అక్టోబర్ 30 లోపు ఆన్లైన్ ఓటరు వెబ్సైట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి అర్హులని తెలియజేశారు.

రామగుండం నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 214974 కి గాను పురుషులు108233 మహిళల ఓటర్లు106716 తర్డ్ జెండర్ సంఖ్య 25 పోలింగ్ స్టేషన్ 259 గాను వివరించారు.నియోజకవర్గంలో మొత్తం పోలింగ్ స్టేషన్లు రెండువందల యాభై తొమ్మిది సెంటర్లు నూటతొంభై ఉన్నట్లు తెలియజేశారు. రామగుండంలోని అన్ని ప్రాంతాల్లో పోలింగ్ శాతం పెరిగేలా మీడియా ప్రతినిధులు సైతం ఓటర్లను ప్రోత్సహిస్తూ అవగాహన కల్పించాలని రామగుండం రిటర్నింగ్ అధికారి కోరారు. ఎన్నికలలో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఎన్టిపిసి టిటిఎస్ జ్యోతినగర్ లో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నవంబర్ 10 లోపు నామినేషన్లు సమర్పించాలని,ప్రభుత్వ సెలవు నాడు నామినేషన్ స్వీకరించడం జరగదని,నామినేషన్ స్వీకరణ, స్క్రూటిని ప్రక్రియకు అన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎన్నికల నియమాలను అనుసరించి 50,000 కంటే ఎక్కువగా తరలిస్తున్న డబ్బులు జప్తు చేయడం జరిగింది.ఇందుకు సంబంధించి నవంబర్ 4 నాటికి జాప్తు చేసిన నగదు విలువ 74,45,000, దీనిలో వెండి ఆభరణాల విలువ,39,41000 ఇందులో డాక్యుమెంట్స్ చూపించి తిరిగి రిలీజ్ చేసిన నగదు 34,45,000 అని తెలియజేశారు. నామినేషన్ వేసే అభ్యర్థుల సమయం,తేదీ నవంబర్ 3 నుంచి నవంబర్ 10 వరకు అని తెలియజేశారు, నామినేషన్ వేసిన అభ్యర్థుల ఆఫిడేవిట్ వివరాలు ఎప్పటికప్పుడు వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు,అభ్యర్థుల ప్రచాం సమయం ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటలవరకు అనుమతించమని తెలియజేశారు. నామినేషన్ దరఖాస్తు పత్రాలను ఉచితంగా జరుగుతుంది.పోలింగ్ స్టేషన్ లో పి.ఒ లకు, ఏ.పీ.ఓ.లకు రెండో విడత శిక్షణ అందించడం జరుగుతుందని తెలియజేశారు. రామగుండం నియోజకవర్గంలో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామని,లా అండ్ ఆర్డర్ పకడ్బందిగా నిర్వహిస్తున్నామని,24 గంటల పాటు అప్రమత్తంగా ఉన్నామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజకీయ పార్టీలు , అభ్యర్థులకు సంబంధించిన ఆడియో,వీడియో అడ్స్, వీడియోస్,సాంగ్స్ లకు డి.పి.ఆర్.ఒ.ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎం.సి.ఎం.సి.(మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్) కమిటీ ఆమోదం తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు.అనుమతి లేకుండాప్రకటనలు జారీ చేస్తే ఎన్నికల నియమాల ఉల్లంఘనల కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు,మద్యం పంపిణీ, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు,ఓటర్లను ప్రలోభాలకు,భయభ్రాంతులకు గురి చేయడం వంటి అంశాలపై ఫిర్యాదు అందించేందుకు హెల్ప్ లైన్ నంబర్ 1950 ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ఎవరు కూడా ఆధారాలు లేకుండా యాభై వేల రూపాయలకు మించి అధిక నగదు తీసుకెళ్లరాదని తెలిపారు.ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పత్రిక,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు నియోజకవర్గ ప్రజలను ఉత్తేజపరిచి అధిక పోలింగ్ శాతం నమోదయ్యేలా,పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని రామగుండం రిటర్నింగ్ అధికారి కోరారు. ఈ సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారి, సంబంధిత అధికారులు,వివిధ మీడియా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పోలీసు "స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీమ్" లు ఏర్పాటు





**- కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఐ.పి.ఎస్.,**

**కరీంనగర్ జిల్లా బ్యూరో,04 నవంబర్ (అక్షరం న్యూస్):** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సమయం ఆసన్న మవుతున్నందున ఎన్నికల ప్రవర్తనా నియమావళి మరియు నిబంధనలను మరింత పకడ్బందీగా అమలు పరిచేందుకు కరీంనగర్ కమిషనరేట్ లో 8 స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీములను ఏర్పాటు చేశామని శనివారం నాడు పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. వీరికి ఎన్నికల విధులు నిర్వహించు సమయంలో ఉత్పన్నమయ్యే సమస్యలను త్వరితగతిన సంఘటన స్థలానికి చేరుకొని నివారించుటకు మూడు రోజుల పాటు అవసరమయిన అన్ని అంశాలపై జిల్లా పోలీస్ హెడక్వార్టర్స్ నందు పూర్తి స్థాయిలో శిక్షణ అందించా మన్నారు. ఫిజికల్ ఫిటినెస్, ఆయుధాల వాడకంపై రిఫ్రెష్ కోర్స్, శాంతి భద్రతల సమస్యలు ఎదురైనపుడు అల్లరి మూకలను చెదరగొట్టడం, అవసరమైతే లాఠీఛార్జ్ చేయు విధానం, తనిఖీలు చేసే సమయంలో తప్పించుకుపోయే వాహనాలను వెంబడించి, అడ్డగించి, క్షుణ్ణంగా తనిఖీ చేసి, ఉల్లంఘనకు పాల్పడితే తీసుకునే తగు చర్యలు మొదలగు అంశాలపై శిక్షణ అందించా మన్నారు. నేటితో వారి శిక్షణ ముగిసిందని తక్షణమే వారు విధులు నిర్వహించుటకు సంసిద్ధంగా ఉన్నారన్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఆదేశానుసారం ఆకస్మిక దాడులు, వాహన తనిఖీలు, మెరుపు దాడులు, కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్, ఎన్నికల నియమావాలి అమలు పరిచే అన్ని రకాల విధుల్లో వీరు పాల్గొంటారని తెలిపారు.ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూడడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, వ్యక్తులు భారత ఎన్నికల సంఘంచే జారీ చేసిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి మరియు నిబంధనలకు లోబడి ప్రచారాలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు ముందస్తు అనుమతుల మేరకే నిర్వహించుకోవాలని కోరారు. ఎన్నికల నియమాల లేదా అనుమతి పరిమితుల ఉల్లంఘనలకు పాల్పడిన ఎంతటివారైనా, ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, రాజకీయ పార్టీలు, వ్యక్తులకు అతీతంగా వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే అంధకారమే

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం /అక్షరం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే రాష్ట్రంలో మళ్లీ అంధకారమే అవుతుందని పరకాల నియోజకవర్గ బి.ఆర్.ఎస్. పార్టీ అభ్యర్థి,ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం గీసుగొండ మండలం ఆరెపల్లి గ్రామం నుండి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేస్తూ భారాసాలో చేరారు.వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి సాదరంగాఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు చేసిందేమీలేదన్నారు.ఆదమరిచి కాంగ్రెస్ కు ఓటు వేస్తే రాష్ట్రం అంధకారమే అవుతుందని, మోసపూరిత హామీలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ అని ధ్వజమెత్తారు. పార్టీలో చేరినవారిలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి బాబురావు,గ్రామ ఉపాధ్యక్షులు మోటం స్వామి,సీనియర్ నాయకులు మంద బిక్షపతి, ముదిరాజ్ సంఘం గ్రామ కార్యదర్శి పెండ్యాల సతీష్ తదితరులు చేరారు.ఈ కార్యక్రమంలో కొత్త రఘుపతి రెడ్డి,గ్రామ అధ్యక్షులు సిందే విజయ్,కార్యదర్శి తుమ్మనపల్లి నరేష్,ఉప సర్పంచ్ ఏకాంబ కమలాకర్,యూత్ ప్రెసిడెంట్ ఏకాంబ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బిఆర్ ఎస్ అభ్యర్థి రవిశంకర్ చొప్పదండి అభివృద్ధిపై, మీ వ్యక్తిగత అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

- దళిత సంక్షేమ సంఘ(డి యస్ యస్) రాష్ట్ర అధ్యక్షులు కనకం వంశీ



**కరీంనగర్ జిల్లా బ్యూరో,04 నవంబర్ (అక్షరం న్యూస్):** చొప్పదండి నియోజకవర్గం లోని మల్యాల మండల కేంద్రం లో దళిత సంక్షేమ సంఘం మల్యాల మండల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ కల్లేపల్లి అంజయ్య సభాధ్యక్షత వహించగా డియస్ యస్ రాష్ట్ర అధ్యక్షులు కనకం వంశీ హాజరై మాట్లాడారు, నియోజకవర్గంలో సుంకే రవిశంకర్ వ్యక్తిగతంగా అభివృద్ధి పొందాడు మాత్రమే గానీ, నియోజకవర్గం లో ఉన్న దళిత ప్రజానీకం ఏ ఒక్క కుటుంబం అభివృద్ధి చెందలేదు. అని అన్నారు చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే. చొప్పదండి నియోజకవర్గంలో ప్రజల అభివృద్ధి పై ముఖ్యంగా దళితుల అభివృద్ధిపై చర్చకు సిద్ధం కావాలని స్థలం సమయం తనే తెలుపాలని దళిత సంక్షేమ సంఘం చేస్తున్న ఆరోపణలపై దళిత సంక్షేమ సంఘం కట్టుబడి ఉందని అన్నిసాక్షాలతో వెల్లడిస్తామని అన్నారు ఈ ఎన్నికల్లో దళిత సంక్షేమ సంఘం మరియు దళిత విద్యార్థి సంఘం నాయకులు గ్రామ గ్రామాన గడప గడపకు చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అనాలోచిత మైన అవినీతి అక్రమ విధానాలను తెలియ పరచాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే దళిత సమరభేరి సభకు అనుమతి కోరుతూ సంబంధిత అధికారికి దరఖాస్తు చేయడం జరిగింది, చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ మళ్లీ గెలిస్తే పేద ప్రజలను అణచివేతకు గురి చేస్తాడని తెలిపారు కావున నియోజకవర్గంలోని ప్రజలు ముఖ్యంగా దళితులు బడుగు బలహీన వర్గాలు ఆలోచించి తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. త్వరలోనే రవిశంకర్ బినామీలను కూడా వెల్లడిస్తామని అన్నారు. ఇట్టి సమావేశంలో. డివియస్ నాయకులు ఎల్ తిరుపతి డిఎస్ ఎస్ నాయకులు. కళ్ళపల్లి అంజయ్య నాయకురాళ్ళు భక్తి ప్రమీల దేవి, దారా ప్రేమలతా. రాజేశ్వరి తో పాటు మల్యాల మండలంలోని వివిధ గ్రామాల యువకులు మహిళలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.